


2015 జనవరి 18

## భాగ్యవిధాతతో ఒక జాగృత ఆత్మ యొక్క ఆత్మిక సంభాషణ

### స్మృతికి రావలసిన మొదటి విషయము

నేను నా కళ్ళు తెరిచిన మొదటి క్షణం, నేను ఒక ఆత్మ అని భావిస్తాను: నేను మధురమైన ఇంటి నుంచి, ఈ ప్రపంచానికి ప్రకాశం యొక్క వెలుగులు ఇవ్వడానికి వచ్చాను.

### నేను ఎవరు?

నేను ఒక జాగృత ఆత్మను. నాలో స్వయాన్ని పరివర్తన చేసుకొనే శక్తి ఉంది. బాబా యొక్క ప్రాపర్టీ మీద నాకు పూర్తి అధికారం ఉంది. బ్రహ్మా బాబా మరియు శివ బాబా నా భాగ్యాన్ని తయారుచేయడాన్ని నేను స్పష్టంగా చూస్తున్నాను.

### నేను ఎవరికి చెందుతాను?

బాబా తో ఆత్మ యొక్క సంభాషణ:

మధురమైన బాబా.. గుడ్ మోర్నింగ్..

నేను నా యొక్క తప్పులను తెలుసుకున్నాను. స్వచింతనకు బదులుగా పరచింతనలో నా సమయాన్ని పోగొట్టుకున్నాను. స్వపరివర్తనకి బదులుగా ఇతరులని మార్చడంలో బిజీగా గడిపాను. "నేను బాబా కార్యం చేస్తున్నాను కాబట్టి బాబా ప్రత్యక్షం కావాలి" అని అనుకోవడానికి బదులుగా "నేను ఈ కార్యం బాబా కోసం చేస్తున్నాను, నేను ప్రత్యక్షం కావాలి" అనుకున్నాను. బాబా.. నా ఈ తప్పుల వలన, నాకు పదమాల రెట్లు లభించవలసింది కేవలం పిడికెడు మాత్రమే లభిస్తున్నాయి.

అత్మతో బాబా యొక్క సంభాషణ:

మధురమైన పిల్లవాడా..లేచి నాతో కుర్చో...

ఎప్పుడైతే నువ్వు అమృత వేళ భాగ్యం తాయారుచేసే తండ్రితో మిలనం జరుపుకుంటావో, అప్పుడు నీకు భాగ్యం తాయారుచేసుకొనే వరదానం లభిస్తుంది. కానీ కొంతమంది భాగ్యశాలిగా అవుతారు, కొందరు సౌభాగ్యశాలిగా, మరికొంత మంది పదమాపదమ భాగ్యశాలిగా తయారవుతారు. బాబా నీకు రెండు రకాల "తాళం చెవులు" ఇచ్చారు.ఆ రెండు తాళం చెవులను సరైన దిశ తిప్పినప్పుడే నీ భాగ్యం యొక్క తాళం తెరుచుకుంటుంది. మొదటిది :"నాకు ఒక్క బాబా తప్ప ఇంకెవరు లేరు" రెండవది: "బ్రహ్మ బాబా నా భాగ్యాన్ని తయారు చేస్తున్నారు". ఈ రెండు తాళం చెవులను ఉపయోగించి నీ భాగ్యం యొక్క ఖజనాలను ప్రాప్తించుకో. నీకు ఎవర్ హెల్దీ శరీరం, శాంతి మనస్సు, బెహద్ సంపత్తి, విశ్వ రాజ్యాధికారం మరియు ప్రకృతి సంపూర్ణ సహయోగం ఖజానాల రూపంలో నీకు ప్రాప్తిస్తున్నాయి.

## ప్రేరణ పొందుట:

నా మనస్సులో భౌతిక అలోచలను తీసివేసి.. మనస్సును శాంతి సాగరుడైన.. బాబా మీద ఏకాగ్రం చేస్తాను... బాబా నుంచి సేవ కొరకు పవిత్రమైన, ప్రేరణ కలిగించే సంకల్పాలను పొందుతున్నాను.

## బాబా నుంచి వరదానములను పొందుట:

సూక్ష్మ వతనంలో నా ఫరిస్తా స్వరూపాన్ని ధారణ చేస్తున్నాను.. బాబా యొక్క ప్రియమైన, పవిత్రమైన మరియు శక్తివంతమైన దృష్టి ద్వారా బాబా నాకు వరదానాలు ఇస్తున్నారు.

ఎలాగైతే ఏదైనా ఆహారాన్ని చేసేటప్పుడు, అది తయారవుతుండగానే పాత్ర నుంచి వేరవుతుంది. నీవు కూడా సర్వ ఆకర్షణల నుంచి విడివడి హృదయాన్ని ఒక్క సుందరమైన బాబాతోటే జోడించు. అప్పుడు నువ్వు సంపూర్ణ ఫరిస్తాగా తయారవుతావు.

## బేహద్ సూక్ష సేవ (చివరి 15 నిమిషాలు..)

నేను పై వరదానాన్ని దాతగా అయ్యి ఈ ప్రపంచానికి ఇస్తున్నాను. నేను ఈ వరదానాన్ని బాబా నుంచి తీసుకుని ఈ మొత్తం ప్రపంచానికి నా శుభ సంకల్పాలతో బహుమతి రూపములో ఇస్తున్నాను... నా ఫరిస్తా స్వరూపంలో ఈ భూప్రపంచాన్ని చుట్టి వస్తూ అత్మలందరికి ఈ వరదానాన్ని ఇస్తున్నాను.

## నిద్రకు ఉపక్రమించే ముందు:

నేను శబ్దానికి అతీతమైన స్తితిలో స్తితమౌతున్నాను. ఈ రోజు నేను మానసికంగా కాని, భౌతికంగా కాని ఎవరికీ ఆకర్షితం కాలేదు కదా అని పరిశీలించుకుంటున్నాను. నేను ఎవరితోనైన అగౌరవంగా ప్రవర్తించానా? అని చెక్ చేసుకుంటున్నాను. ఒక వేళ అలా చేసి వుంటే బాబాకి చెబుతున్నాను. ఏవైనా భౌతిక ఆకర్షణలకు లేదా స్వార్ధ ప్రయోజనాలకు లోను కాలేదు కదా? ఈ రోజు నేను చేసిన కర్మలను చార్ట్ లో రాసి 30 నిమిషాల యోగం ద్వారా ఆ కర్మల యొక్క ప్రభావాన్ని తొలగిస్తున్నాను. నేను శుద్ధమైన మరియు నిర్మలమైన హృదయంతో నిద్రిస్తాను.